# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపాదకులు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. No. 18
స్థాపితం 1930
సంపుటి 57 సంచిక 27
4-7-1986
శుక్రవారం
12 పేజీలు రూపాయి


# మంత్రులకు దినదినం గండమే!

**మా హైదరాబాదు విలేఖరి**

రాజధాని రాజకీయ వాతావరణం వేడిగా, ఉద్రిక్తంగా వుంది. అది తుఫాను ముందరి ప్రశాంతతో, లేక పరుగులు పెట్టి ప్రయోజనం లేదన్న రాజకీయ వాదుల నిర్లిప్తతో అర్థంకావడంలేదు. తెలుగుదేశం మంత్రుల ముఖారవిందాలు మాత్రం కినుకతో కోపంతో కంది, కళ గత్తరిలె తయారైవున్నాయి. ఒక్కరిలోనూ కళాకాంతులులేవు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు తమను, తమ పదవులను ఏమి చేయనున్నారోననే భయమే వీరినిట్లా క్రుంగదీస్తున్నది. ఎన్. టి. రామారావు మంత్రులతో ఫుట్‌బాల్ ఆట ఆడిస్తున్నారు. వారిని శాంతియుతంగా బ్రతకనివ్వడంలేదు. పి. ఎ. లను పి. ఎస్. లను నేరుగా నియమించడంతో ప్రారంభమైంది ఆయనక్రీడ. అప్పటినుంచి రోజుకొక నిర్ణయం. కొందరు మంత్రుల ఫైళ్ళను ఆయన తనదగ్గరకు తెప్పించుకొని, స్వయంగా పరిశీలిస్తున్నారు. కొన్నినిర్ణయాలను తారుమారు చేస్తున్నారు. కొందరు మంత్రులపై నిఘా విభాగాలు ఒక కన్నేసివుంచాయట; ఎ సి బి దర్యాప్తులు ఇంకొకవైపు కొనసాగుతున్నాయి. మంత్రులకు మాట మాత్రంకూడా చెప్పకుండా, సెక్రటేరియట్‌లోని తాబేదారులను మార్చి పారేశారు. ప్రత్తి మణెమ్మ వంటి జూనియర్ మంత్రి చేతికి. రాజదర్బారువంటి తగిన ఆఫీసు కేటాయించి, సాక్షాత్తు హోం మంత్రిని ఇరుకుగదిలోకి విసిరేశారు. ఈ మార్పులకు, పరిపాలనా సంబంధమైన, లేదా రాజకీయమైన అవసరాలేవీలేవు; ఎన్టీఆర్ అనుకున్నారు-జరిగిపోయింది- అంతే!

ఈ అవమానాలతోనే మంత్రులు, తమ కార్యదర్శుల దగ్గరగాని, అనుచరుల దగ్గరగాని తలెత్తుకోలేక సతమతమవుతుంటే ఇంకొకప్రక్కనుంచి మంత్రులను తీసేస్తున్నారహో అంటూ రోజుకొక పుకారు జపానుకార్లకంటే జోరుగా రాజధానిని చుట్టేస్తున్నాయి. కర్ణాటక మంత్రులకు పట్టినగతి చూశాక వీరికి కంటినిండా కునుకుపడితేఒట్టు. అసమర్థులను, అవినీతి పరులను అన్నగారి విశ్వాసం కోల్పోయినవారిని, అల్లుడుగారి అభిమానానికి దూరమైనవారిని తప్పిస్తారని ఈ పుకార్లు ప్రచారం చేస్తున్నాయి. ఈ నాలుగు కొలమానాలు పెడితే, బహుశా మంత్రివర్గంలో ఎన్. టి ఆర్ తప్ప, ఇంకెవ్వరూ మిగలకపోవచ్చు. అందువల్ల ఎవరికివారు గుమ్మడికాయలదొంగల పలె భుజాలు తడుముకుని, భయంతో హడలిచస్తున్నారు. నింపాదిగా, నిబ్బరంగా వుండేది, ఒక్క నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి! మిన్నువిరిగి మీదపడినా తనకు ముప్పురాదన్న భరోసా ఆయనకు వుంది.

రకరకాల అవమానాలతో, ఆగ్రహాలతో అందరూ ఉక్రోషంతో ఉడికిపోతున్నా, ఒక్కరిలోనూ తమ భావాలు బయటపెట్టే సాహసంలేదు. కె. ఇ. కృష్ణమూర్తి. రామచంద్రారెడ్డి, జానారెడ్డి తదితరులుకూడా అంతఃపురాలలో చేరి, పళ్ళు పటపట కొరుకుతున్నారట గాని, గడపదాటితే నోరు కుట్టేసుకుంటున్నారు. వారు మాత్రం ఏంచేస్తారు- ప్రమాదం ముంచుకొస్తే మాట సాయంచేసేందుకు ఒక్క ఎమ్మెల్యే అయినా వెనుక నిలబడతాడన్న నమ్మకంలేదు. ఎమ్మెల్యేలందరూ సైగా మంత్రుల కళ్ళనీళ్ళు తుడిచి, ఓదార్చడమేతప్ప, బహిరంగంగా మాట తొడగడంలేదు.

ఇంతకూ, ఈ భయమంతా వీరు కల్పించుకున్నదేనా, లేక ఎన్ టి ఆర్‌కు నిజంగానే కొందరు మంత్రులను తొలగించాలన్న ఆలోచన వుందా అన్న ప్రశ్నకు సమాధానం దొరకడంలేదు. ఆయనకా ఆలోచనవుండివుంటే, దాన్ని ఆచరణలో ఎప్పుడు పెడ్తారు అన్నదికూడా [illegible] విషయమే.

రేపు 14 తేదీనుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమౌతున్నాయి. ఈ తేదీ ఉదయం ముఖ్యమంత్రి, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిని మాత్రం ఇంటికిపిల్పి రహస్యమంతనాలాడారు. వారి మధ్య అసెంబ్లీ వ్యవహారాలతప్ప మరేవీ ప్రస్తావనకు రాలేదని చెప్తున్నారుకాని, మంత్రులకుమాత్రం తమవిషయమే చర్చకు వచ్చిందనిఅనుమానం. అసెంబ్లీ సమావేశాలలోగా తమను పెరికేస్తారా లేక అవి ముగిసేదాకా ఆయువు పోస్తారా అని

—తరువాయి 7 వ పేజీలో




వై. విష్ణురెడ్డి
H.T. No. 19349
Rank 11
44+37+35

**R**

## రత్నం కోచింగ్ సెంటర్

రిజిష్టర్డ్ నం. 5818 (రెసిడెన్షియల్) ఫోన్ : 5473

14/46-ఏ. హరనాథపురం, నెల్లూరు-3



ఎస్. కృష్ణకాంత్
H T No. 11056
Rank: 40
C42P33B34:109

**1986 EAMCET 100 కి పైగా సీట్లు సంపాదించిన**
**ఏకైక ఉత్తమ శిక్షణాసంస్థ**

మా శిక్షణలో విజయం సాధించి మా సంస్థకు గర్వకారణంగా నిలిచిన చిరంజీవులందరికి మా శుభాశీస్సులు,

మా ప్రియతమ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మా హార్దిక శుభాకాంక్షలు.

గమనిక : *1-9-1986* నుండి లాంగ్ టెర్మ్ బ్యాచికి శిక్షణ ప్రారంభం.

సీటు కావలసినవారు రూ. 600/- యమ్. ఓ. ద్వారా పంపి సీటు రిజర్వు చేసుకోగలరు. విద్యార్థినీ విద్యార్థులకు వేరుగా హాస్టలు వసతి గలదు.

పోస్టల్ కోచింగ్ కావలసినవారు రూ. 600/- చెల్లించి పోస్టు ద్వారా కోచింగ్ పొందగలరు.

కె. పద్మావతీరత్నం
కరస్పాండెంటు

## రత్నం రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

*1986* జులై *20* నుండి రత్నం కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో పై సంస్థను ప్రారంభించుచున్నాము. అడ్మిషన్లు జరుగుచున్నవి.

గమనిక : ప్రవేశపరీక్షకు శిక్షణ ఇచ్చుటకు లెక్చరర్లు. ఫిజిక్స్. కెమిస్ట్రీ. బాటనీ జువాలజీలలో అనుభవజ్ఞులయిన అధ్యాపకులు కావలెను కనీస నెలసరి వేతనం రూ. 3000/-లు

కె. వి. రత్నం
కరస్పాండెంటు

మా సంస్థలో ఇంజనీరింగ్ ఎంట్రన్స్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు వెంటనే ఫోటోలోసహా మార్కులు ర్యాంకుల వివరాలు పంపండి

## నెల్లూరు ముచ్చట్లు

విహార్మకుడు

### శ్రీనివాసులురెడ్డి

రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి 3 తేది ఉదయం మద్రాసు వెళ్ళి, సాయంత్రానికి నెల్లూరు చేరారు. 4 తేది ఓజిలి, విన్నమాల, దుగరాజపట్నం, కోట, విద్దలూరు, వాకాడు, బాలాయపల్లె, వెంగమాంబాపురం, వెంకటగిరిలలో కార్యక్రమాలు. 5 తేది ప్లానింగ్‌బోర్డు సమావేశం; సాయంత్రం హైదరాబాదు వెళ్ళి, మళ్ళీ 9 తేది ఉదయం వస్తారు. ఆరోజు దుత్తలూరు, గండిపాళెంలలో పర్యటన; 10 తేది కోవూరు సమితి పర్యటన, ఆరాత్రికి హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ ఎక్కుతారు.

### దేవాలయాల మంత్రి

దేవాలయాల మంత్రి శ్రీ ఎతిరాజరావు 5 తేది ఉదయం నెల్లూరు వస్తారు. వేణుగోపాలస్వామి, రంగనాయకుల స్వామిలను సందర్శించుకొని, పెద్దాస్పత్రిలోని పెంటకోన అగ్నిప్రమాద బాధితులను పరామర్శించి, 9-30 గంటలకే తిరుపతి బయల్దేరి వెళ్తారు.

### కలెక్టరు సెలవు

కలెక్టర్ శ్రీ జన్నత్ హుసేన్ 7 తేది నుంచి నెలరోజులపాటు సెలవుపై వెళ్తున్నారు. ముస్సోరీలో శిక్షణ నిమిత్తం పోతున్నారట. జాయింట్ కలెక్టర్ శ్రీ దయాచారి ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా వ్యవహరిస్తారు.

### అధికార వర్గం

జిల్లాలోని చాలామంది ఉన్నతాధికారులకు బదిలీలు వచ్చాయి.

నెల్లూరు పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీ సుబ్బారెడ్డిని రంగారెడ్డి జిల్లాకు బదిలీచేశారు. ఆయన స్థానంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ యు. వి. వి. రాజు ఇన్‌చార్జిగావ్యవహరిస్తున్నారు సుబ్బారెడ్డి నిజాయితీపరుడైన అధికారి జిల్లాలోని పారిశ్రామికులందరికీ తలలోనాలుకవలె సహకరించేవారాయన

• • •

ఆర్డీఓ శ్రీ రాజారామ మోహనరాయ్‌ని ఒంగోలుకుబదిలీచేశారు; ఆయనస్థానంలో అనంతపురంనుంచి శ్రీ పి. జయరామరెడ్డి వచ్చి చేరారు.

• • •

డి ఆర్ డి ఎ ప్రాజెక్టాఫీసరు శ్రీ పి. విశ్వనాథ్ బదిలీ కావచ్చునని అనుకుంటున్నారు. ఐ ఎ ఎస్ ను అతిశయం మచ్చుకైనా కన్పించని సౌమ్యుడు, శ్రీ విశ్వనాథ్.

• • •

జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ పి. వెంకటేశ్వరరావు 30 తేది రిటైరైనారు; డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎం. రామస్వామి ఇన్‌ఛార్జిగా వున్నారు.

• • •



పెళ్ళికూతురు ప్రభాకరరెడ్డి, కౌసల్య వీరి వివాహం ఇటీవల నెల్లూరులో జరిగింది

ఇదివరకు గిరిజన సంక్షేమాధికారిగా జిల్లాలో అందరికీ సుపరిచితుడు, చురుకైన అధికారి శ్రీ పి. ఎస్. పి. లింగం వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారిగా నియమితులైనారు;

### గండిపాళెం స్కూలు ఘనత

10 వ తరగతి పరీక్షలలో గండిపాళెంలోని బాలుర రెసిడెన్షియల్ స్కూలు ప్రశంసనీయమైన ఫలితాన్ని సాధించింది ఈ స్కూలు నుంచి 31 మంది విద్యార్థులు హాజరైతే, వారందరూ ఉత్తీర్ణులు కావడమేకాదు; అందరికీ ఫస్ట్‌క్లాస్ వచ్చింది. ఒక విద్యార్థి అయితే 513 మార్కులతో డిస్టింక్షన్ సాధించాడట, అంతకుక్రితం, 7 తరగతి పరీక్షలలో కూడా ఈ స్కూలు నూరుశాతం ఉత్తీర్ణత సాధించింది. స్కూలు ప్రిన్సిపాల్ శ్రీ ఎం. శివరెడ్డికి మా అభినందనలు.

### ఫాతిమా కేసు

మొగుడ్నిచంపి, శవం ఎదుటే ప్రియుడితో కలసి వింతులారగించిన వీరనారి ఫాతిమాబేగం కేసు 4 తేది ఉదయం విచారణకు వచ్చింది. మేజిస్ట్రేటుకోరులో ఆమెను, సహనిందితులను పోలీసులు హాజరుపెట్టారు; కేసు 18 తేదికి వాయిదా పడింది.

ఈ కేసుకు సంబంధించి పోలీసులు బలమైన సాక్ష్యాధారాలే సేకరించినట్లున్నారు. హత్యజరిగేటప్పుడే, బషీర్ పెట్టిన కేకలువిని ప్రక్కఇంట్లోని ఒక ముసలి స్త్రీ ప్రహరీగోడమీదుగా మొత్తం చూసిందట. ఆమె గమనించేసరికి, ఫాతిమా తనభర్త గొంతుపైన కాళ్ళు పెట్టి నిలబడివుందట. తర్వాత ఆమె రక్తంమరకలు కడిగేసిందట.

ఫాతిమా, తనప్రియుడితో కలసి ఫిబ్రవరిలో,నరసింహుబకొండపై చేసుకున్న పెళ్ళికి సంబంధించికూడా పోలీసుకు రికార్డులు దొరికినట్లు తెలిసింది. ఆమె ప్రియుడు, వెంకటేశ్వరప్రసాద్ ఇంటినుంచి, హత్యచేసిన కత్తినికూడా స్వాధీనపరచుకున్నారట.

4 వ టౌన్ సబిన్స్‌పెక్టర్ శ్రీ కారికా ప్రసాదరెడ్డి చాలాశ్రమపడి, దర్యాప్తు చేస్తున్నట్లున్నారు. ఈ కేసులో నిందితులకు శిక్షపడేట్లుచేస్తే, పోలీసు ప్రతిష్ఠ పెరుగుతుంది;

—కొరవ 7 వ పేజీలో


# గాయత్రి ఎలక్ట్రానిక్స్

**17/129** ట్రంకురోడ్డు :: నెల్లూరు

ఫోన్ : 6273

DISTRIBUTORS FOR

## APEL TV

AUTHORISED SALES & SERVICE DEALER FOR

## ECTV & KELTRON

## మా టి. వి. షో రూమ్

(స్వాగత్ హోటల్ కాంప్లెక్స్ (పాతనెహ్రూ మార్కెట్), మద్రాసు బస్టాండు దగ్గర, నెల్లూరు)

**4-7-86** తేదీన ప్రారంభించినాము

మా ఖాతాదారులు శ్రేయోభిలాషులు గమనించ ప్రార్థన.

With Best Compliments from :

Electronics Corporation of India Ltd.,
A. P. Electronics Development Corporation Ltd..
Kerala State Electronics Development Corporation.
Electronica, House of TV Components, Ritchie Street, Madras.
A K S Traders, Antenna Hardware Dealer. 33/4 Wallers Rd. Madras
City Pen Centre, 89. Anna Salai, Madras-2.
TV & Allied Sales, Madras, Hyderabad, (Antenna People) Nagpur, Bombay.
Nirmala Agencies, Trunk Road, Nellore.
Haritha Electronics, Pappula Street, Nellore.
B. Padmanabham, Cine Artist, Madras.
D. Subba Raju, విజయలక్ష్మి స్వామి బాయిల్డ్ రైస్ మిల్ గణపవరం, ప. గోదావరి జిల్లా
Video Tone, 56 Habibulla Road, T. Nagar, Madras-600 017.



## WANTED
### Lady Tutors for Hostel

Qualification: Graduates in Science or Arts
Salary negotiable. Applicants residing in Nellore Town will be preferred. Apply within a week to

PRINCIPAL
NELLORE CENTRAL SCHOOL
Gandhi Nagar :: Nellore.



## ఆంధ్ర ప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ లి.

నెల్లూరు మండలము; నెల్లూరు.

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, ఆంధ్ర ప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్, నెల్లూరు మండలము సంబంధించి మామిడిచెట్లు వేయబడియుండు భూములలోవున్న మోళ్ళు, వేరులు తమ స్వంత ఖర్చులతో తీయించి బొగ్గు కాల్పించుకొని ఆంధ్ర ప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థవారికి హెక్టారు పద్ధతిపై రుసుము చెల్లించి రవాణా చేసుకొనుటకు పిలువబడిన టెండర్లకొరకు 20-6-86 వ తేది "జమీన్‌రైతు" పత్రికలో వెలువడిన ప్రకటన రద్దుచేయడమైనది.

సీతారామ్, ఐ. ఎఫ్. ఎస్.,
డివిజనల్ మేనేజరు,
ఆం. ప్ర. అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్,
నెల్లూరు మండలము, నెల్లూరు.

# తెరపై బాలకృష్ణ పల్టీలతో స్లాబ్ పద్ధతి రద్దవుతుందా?

భారీమొత్తం తయారయ్యే చిత్రాలకు తప్ప చిన్నతారాగణంతో లోబడ్జెట్లో తీసే చిత్రాలకు స్లాబ్ సిస్టమ్ వల్ల ఏమాత్రం ప్రయోజనం వుండదు. ఈ విషయమై ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుకి చిన్న నిర్మాతలెందరో విన్నపాలు చేసుకున్నారుకూడా. అవన్నీ చెవిటివాని చెవిలో శంఖం వూదినట్లయిపోయాయి. ఎన్. టి. రామారావు పుత్రుడు బాలకృష్ణ నటించే చిత్రాలన్ని బిగ్ బడ్జెట్లో తయారయ్యేవే అందేత, ఆ నిర్మాతలకు లాభించవచ్చుని ఎన్. టి. రామారావు వూహించుకుంటూవచ్చారు. కాని, బాలకృష్ణ నటించిన చిత్రాలు రెండో మూడో తప్ప మిగతావేవీ హిట్స్ అవలేదు. అందేత, నిర్మాతలకు ఈ స్లాబ్ విధానంలో ఆశించినంత లాభాలు రావడం లేదు. ఇది ఇలావుండగా అక్కినేని నాగేశ్వరరావు పుత్రుడు నాగార్జున నటించిన తొలిచిత్రం "విక్రమ్" సూపర్ హిట్ అయి, కొనుగోలుదారులకుకూడా విపరీతమైన లాభాలు తెచ్చిపెట్టింది. ఇది ఎన్. టి. రామారావుకి కన్నుకుట్టినట్లయింది కాబోలు: ఇప్పుడు స్లాబ్ సిస్టమ్ ఉండాలా-వద్దా అనేవిషయమై కొందరితో చర్చలు సాగిస్తున్నారట.

స్లాబ్ సిస్టమ్ తొలగించడం అంటూ జరిగితే, అత్యధికవ్యయంతో తయారయ్యే

మా మద్రాసు సినీప్రతినిధి

భారీచిత్రాల సంఖ్య తగ్గుతుంది. చిన్న బడ్జెట్ చిత్రాలకు ప్రోత్సాహంలభిస్తుంది. ఎటొచ్చీ ఈ స్లాబ్ సిస్టమ్ సీజన్‌లో రేట్లు అమాంతంగా పెంచేసిన తారలు తమ రేట్లను తగ్గించుకోడానికి ఒప్పటాన ఇష్టపడరు. నిర్మాతలకు ఏంచేయాలో తోచనిపరిస్థితి ఏర్పడుతుంది.

## పాత్రికేయులతో ఎం. ఎస్. రెడ్డి గోష్ఠి

ప్రముఖ నిర్మాత, సహజ కవి మల్లెమాల సుందరరామిరెడ్డి జూన్ 23 రాత్రి మద్రాసు సవేరాహోటల్‌లో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఇందుకు రెండు కారణాలున్నాయి. ఈయన సమర్పణలో ఈయన పుత్రుడు శ్యాంప్రసాద్‌రెడ్డి నిర్మించిన ఎం. ఎస్. రెడ్డి మూవీస్ "తలంబ్రాలు" చిత్రం 22 రోజుల్లోనే హైదరాబాదులో పూర్తయింది. ఈరోజుల్లో ఇది చాలాఅసాధారణం, అసాధ్యమైన విషయం. ఒక ప్లాన్ ప్రకారం చిత్రనిర్మాణం కొనసాగిస్తే, విజయవంతం కావడం ఏమంత కష్టం కాదని శ్యాంప్రసాద్‌రెడ్డి నిరూపించారు. ఇది మరికొందరు నిర్మాతలకు ధైర్యమిస్తుంది. పైగా, ఈచిత్రాన్ని జిల్లాలవారీగా విక్రయించకుండా ఇదివరకటిలా పంపిణీదారులద్వారా విడుదల చేయించడం మరోవిశేషం. రామోజీరావుగారి 'మయూరి' ద్వారా విడుదల చేయబడుతుంది. ఈచిత్రంలో భారీతారలు లేరు. డాక్టర్ రాజశేఖర్, జీవిత నాయకానాయకులు. జీవిత పలుతమిళచిత్రాలలో నటిస్తున్న తెలుగువనిత. ఈమెను తెలుగు చిత్రపరిశ్రమకు పరిచయంచేసిన ఘనత ఎం. ఎస్. రెడ్డికి దక్కింది. ఈచిత్రానికి కోడి రామకృష్ణ దర్శకుడు.

జూన్ 23 ఉదయం ఎం. ఎస్. రెడ్డి స్వయంగా నిర్మించే కౌముదీ పిక్చర్స్ "ఒకప్రేమకథ" చిత్రానికి ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ మాలకొండారెడ్డి కెమెరాస్విచ్ ఆన్‌చేయగా, ప్రముఖ రచ

—కొరవ 11వ పేజీలో

# డ్రస్సులు మారిస్తే చాలా?

ప్రముఖ మరాఠీ చిత్రనిర్మాత, దర్శకుడు, రచయిత హీరో అయిన దాదా కొండ్కే అందగాడు కాదు. యువకుడు కాదు. చిత్రమంతా కేవలం నిక్కరు బనీన్‌తోనే కనిపిస్తాడు. అతని చిత్రాలు రజతోత్సవాలు జరుపుకుంటాయి. కారణం ఏమిటంటే మంచికథను రూపొందిస్తాడు, రాజకీయ నాయకులపై చెణుకులు విసిరే సంభాషణలు వుంటాయి. "ఈ హిందీ హీరోలెవరూ ప్రతి సీన్‌లోనూ ఒక్కోకొత్తడ్రస్‌లో కనిపిస్తారు. డ్యూయెట్ సాంగ్స్‌లో అయితే ఎన్నిదుస్తులు మారుస్తారో! నేను చొక్కా నిక్కర్ బనీన్‌తోనే చిత్రమంతా కనిపిస్తాను. ఏ కొమ్ములు తిరిగిన హీరో అయినా పాలాకనిపించి, నటించి, పిక్చర్ని సూపర్‌హిట్ చేయమనండి చూద్దాం" అని ఇటీవల సవాల్ చేశాడు దాదాకొండ్కే.

నిజమే. మన హీరోలు కథ, అందులోని తమపాత్రలు, నటనకన్నా డ్రెస్‌ల మీదే ఎక్కువగా దృష్టిని కేంద్రీకరిస్తారు. కొన్నివేలు ఖరీదుచేసి, బొంబాయినుంచి దుస్తులు తెప్పించమంటారు. హీరోయిన్ అయితే మరీనూ. చిత్రం పూర్తయ్యాక ఆ కాస్ట్యూమ్స్‌ను తమ ఇంటికి తీసుకెళ్ళిపోవడమూకద్దు.

హీరో హీరోయిన్ల దామినేషన్ అంతరంతకు ఎక్కువవుతుండడంవల్ల నిర్మాతల పరిస్థితి నానాటికీ అధ్వాన్నమైపోతోంది. ఆఖరికి హీరో రిక్షాలాగేవాడి పాత్ర ధరించినా టెర్రిలిన్‌దుస్తులు కావాలంటారు, ఇతర దుస్తులలో కనిపిస్తే, తమ అభిమానసంఘాలవారు బాధపడతారంటారు.

ఎంత ఖరీదైన దుస్తులు కుట్టించినా, కేవలం కాస్ట్యూమ్స్‌వల్ల చిత్రం విజయవంతం కాగలదా? ★

# జయప్రద ఒక ఇంటి ఇల్లాలైంది!

ఆడవారి మాటలకు అర్థాలు వేరులే- అన్నారు. జయప్రద విషయంలో అదే నిజమైంది. "మీరు శ్రీకాంత్ నహతాను వివాహం చేసుకోబోతున్నట్లు కొన్ని బొంబాయి పత్రికలు ప్రచురించాయే?" అని ఏవాదిక్రితం జయప్రదను అడిగితే, "ఛీ-ఛీ! అతనితో నాకేమిటి వివాహం? ఈ పత్రికలవాళ్ళకేం పనిలేదు. తమపత్రికలు అమ్ముడవడంకోసం తరచు ఇలాంటి సంచలనవార్తలు సృష్టిస్తుంటారు. అసలు నాకు ఇప్పుడప్పుడే పెళ్ళి చేసుకోవలసిన అవసరం ఏముంది? చేసుకున్నా- ఇదివరకే వివాహితుడై, ఇద్దరుపిల్లలతండ్రిని చేసుకునేంతకర్మ నాకేంపట్టింది?" అంది. అటువంటామె జూలై 23న బొంబాయిలోని ఒక ఫైవ్‌స్టార్ హోటల్లో శ్రీకాంత్ నహతాను వివాహంచేసుకుంది. ప్రముఖ నిర్మాత సుందర్‌లాల్ నహతా పుత్రుడు శ్రీకాంత్ నహతా- ఇతడుకూడా చిత్రనిర్మాతే.

శ్రీకాంత్‌నహతా మొదటిభార్య పాపం తనభర్త మళ్ళీ పెళ్ళిచేసుకున్నాడన్న పిడుగులాంటి వార్త తెలిసినడడంతోనే తల్లడిల్లిపోయిందట.



'విజృంభణ'లో అనూరాధ

## రాఘవేంద్రరావు చిత్రాల దిగ్విజయ యాత్రకు స్పీడ్ బ్రేకర్

# రావణబ్రహ్మ

తెలుగు చలనచిత్రరంగాన్ని ప్రస్తుతం ఏలుతున్న, శాసిస్తున్న కొద్దిమంది ప్రముఖులలో దర్శకుడు కె. రాఘవేంద్రరావు ఒకడు. ఇది ఆయన యుగమని కూడా ప్రచారం చేసేవాళ్ళు లేకపోలేదు. నిజమే! అడవిరాముడు నుండి వజ్రాయుధం వరకు ఆయన చిత్రాలు చాలవరకు విజయవంతమై, జనాదరణ పొందాయి. ఎనలేని కీర్తిని సంపాదించిపెట్టాయి. తద్వారా ఆయనకు చిత్రరంగంలో ఒక సముచితస్థానం ఏర్పడింది. ప్రేక్షకుల నాడిని తెల్సుకొని, నవరసాలను మేళవించి, చిత్రాన్ని విజయవంతం చేయడంలో ఆయనేసాటి అనేవారు, ఆయన చిత్రంలో వుండవలసిన హంగులన్నీ సమపాళ్ళలో వుంటాయని ప్రేక్షకుల నమ్మకం.

ఆ నమ్మకాన్ని వమ్ముచేసింది తాజా చిత్రం 'రావణబ్రహ్మ': రాఘవేంద్రరావు చిత్రదిగ్విజయయాత్రలో ఈచిత్రం ఒక 'స్పీడ్‌బ్రేకర్' వంటిదని చెప్పొచ్చు. చిత్రం పేరుమాత్రం గొప్పగావుంది. అయితే పేరుకు, కథకు సంబంధమేలేదు.

బ్రహ్మనాయుడిని రావణబ్రహ్మ అని పిలుస్తుంటారు. అతను నీతి, నిజాయితీ,

ఎల్. వి. రావు

క్రమశిక్షణ, ధైర్యంగల పోలీసాఫీసరు. గోవర్ధనరావు అక్రమాలను నిరూపించి జైల్లో పెడతాడు. అతను పగబడతాడు. బ్రహ్మనాయుడు గీతను ప్రేమిస్తాడు. గోవర్ధనరావు అనుచరుడు శ్యాంబాబు మోసంతో గీతమెడలో తాళికడ్తాడు. ఆత్మరక్షణకోరకు గీత కొందరు దుండగుల్ని చంపుతుంది. పోలీసు ఆమెను అరెస్టు

—కొరవ 11వ పేజీలో







**R**

# రత్నం కోచింగ్ సెంటర్ (రెసిడెన్షియల్)

రిజిష్టర్డ్ నెం. 5818
ఫోన్ నెం. 5473

14/46-ఎ, హరనాథపురం నెల్లూరు-3

మెడికల్ ఎంట్రెన్స్‌లో విజేతలైన మా విద్యార్థులు

బి.అన్నారెడ్డి
H.T.No: 18128
Rank: 30



ఆర్.వి.ఎస్. మురళీధర్
H T No. 2645
Rank : 44
C42 P35 B32;109

ఎస్. మాలతి
HT No 11368
Rank:54

వి. గజలక్ష్మి
H T No. 3202
Rank : 86
C43 P36 B26;105

జ్యోతిరాణి
H T No. 3686
Rank 98
C42P31B31;104

జి. శివకుమార్
H T No. 19011
Rank : 119

అబ్దుల్ కరీమ్
H T No. 18766
Rank : 123
C39P29B34;102

కె. వేద్యానాయుడు
H T No. 19054
Rank : 123
C44P27B31; 102



బి.వి.రాజేశ్వరి
H.T.No: 18620
Rank: 170



జి. పి. సుబ్రహ్మణ్య
H T No. 18309
Rank: 130
C42P29B31:102

జి. శంకరనారాయణ
H T No. 18216
Rank: 136
C44P33B25:102

బి. విశాలక్ష్మి
H T No. 18027
Rank: 157
C45P28B28:101

వి. పి. శోభ
H T No. 3084
Rank: 169
C43P26B31:100

జి. వసంతలక్ష్మి
H T No. 3287
Rank: 172
C42P30B28:100

ఎ. సంధ్యారాణి
H T No. 4583
Rank: 178
C37P38B25:100

డి. నారాయణరెడ్డి
H T No. 3080
Rank: 200
C43P32B24;99



జి.టి. నాయుడు
H.T.No: 18055
Rank: 262



పి.వి.జె. కిషోర్
H.T.No: 21907
Rank: 313

జి. ప్రశాంతకుమార్
HT No. 11464
Rank: 213
C42P27B29:98

పి. శరత్‌కుమార్
HT No. 18081
Rank: 217
C39P31B28:98

ఎ. రాధ
HT No. 32957
Rank: 217
C37P32B29:98

ఎస్. రమణి
HT No. 19685
Rank: 245
C41P29B27:97

ఎ. వి. రుక్మిణి
HT No. 19177
Rank: 254
C40P19B37:96

వై. వి. భవాని
HT No. 10209
Rank: 307
C40P28B27:95



ఎ.లత
H.T.No: 4198
Rank : 407



ఎస్. శ్రీలత
H T No. 18641
Rank : 343
C42P25B27;94

ఎం. శ్రీలక్ష్మి
H T No. 19645
Rank : 357
C40P34B20;94

ఎ.వి. రవిశంకర్
H T No. 10209
Rank : 374
C39P23B31;93

కె. కృష్ణారావు
H T No. 3412
Rank : 383
C38P27B28;93

ఎస్.వి. పద్మావతి
H T No. 13207
Rank : 408
C41P19B32;92

పి. సుమిత
H T No. 4438
Rank : 410
C33P29B30;92

పెమ్మారెడ్డి తనూజ
H T No: 19112
Rank : 455
C37P27B27;91



సి. రూప్యలక్ష్మి
HT No. 19714
Rank: 470
C38P29B25:91

పి. మమత
HT No. 3608
Rank: 493
C37P21B32:90

రాజశ్రీ
HT No. 5158
Rank: 398
C42P17B31:90

ఎం. గుణశేఖర్
HT No- 4172
Rank: 505
C38P23B29:90

బి. సునిల్‌కుమార్
HT No. 19035
Rank: 506
C43P18B29:90

వి. ఆర్. హేమచంద్ర
HT No. 2012
Rank: 516
C39P24B27:90

ఎస్. రామయ్య
H T No. 5409
Rank : 520
C42P21B27:90

ఎస్ వసంత
HTNo. 19163
Rank: 522
C43P20B27:90



ఆర్.సౌజన్య
H.T.No: 11288
Rank : 567

వి. శ్రీవీణ
H.T.No. 3018
Rank: 579



జి.రాజశేఖరరెడ్డి
H.T.No: 5384
Rank : 640

వి.సి.సౌమ్య
H.T.No: 3984
Rank : 668



కె. తనూజ
H T No. 18571
Rank : 538
C42P24B24;90

ఎగ. హరికృష్ణ
H T No. 1785
Rank : 639
C40P22B26;88

కె. మంజుల
H T No. 3879
Rank : 577
C40P23B26;89

వి. వనజాక్షి
H T No. 18003
Rank : 585
C42P22B25;89

ఎం. మురళీకృష్ణ
H T No. 19168
Rank : 686
C39P20B28;87

వి. శ్రీనాథరెడ్డి
HT No. 19347
Rank : 660
C39P27B22:88

జి.జె.డి. రాజా
H T No. 18013
Rank: 697
C36P25B26:87

మల్లేష్‌పాటిల్
H T No. 1789
Rahk: 926
C40P15B25:[illegible]0

టి.ఎస్ సుధీర్
H T No. 6673
Rank: 891
C41P21B22:84

టి. కోటశ్రీ
H T No. 6096
Rank: 903
C39P27B18:84

పి నవిత
H T No. 18848
Rank: 980
C38P23B22:83